




# గురువాణి



సేకరణ : విజయానంద్ జి

- రమేష్ :- బ్రహ్మానందం అంటే?

  సద్గురువు :- నేను కేవలం 'రమేష్'ను మాత్రమే **కాదు** అని ఉండడం.

- రవి :- నేను ఎలా ఉండాలి?

  సద్గురువు :- నీ వరకు నీవు '**నేను**' గా ఉండు., వ్యవహారంలో '**రవి**' గా ఉండు.

- శిష్యుడు :- దుఃఖం **లేకుండా** ఉండాలంటే ఏం చేయాలి?

  సద్గురువు :- సుఖాన్ని **కూడా** వద్దనుకోవాలి.

- శిష్యుడు :- ప్రసాద్ సన్యాసదీక్ష తీసుకున్నారు..

  సద్గురువు :- ప్రసాద్ సంసారాన్ని **వదిలి**, బట్ట రంగు **మార్చినంత** మాత్రాన అది సన్యాసం కాదు. సంసారి గా **ఉంటూనే** 'ప్రసాద్'ని (దేహ భావనను) వదిలేయగలిగితే అదే **నిజమైన** సన్యాసం.

- శిష్యుడు :- స్వామి! జ్ఞాన మార్గమేదో **తెలియడం**లేదు?

  సద్గురువు :- నీవు పుట్టినప్పటి నుండి ఇప్పటి వరకు **నడిచినదంతా** జ్ఞాన మార్గమే. ఉన్నది **అదొక్కటే** మార్గం. రెండవది లేదు..

- శిష్యుడు :- ఉన్నది ఆత్మ **ఒక్కటే** అని గ్రహించేశాను, కానీ దుఃఖం **తొలగలేదు** ఎందుకు?

  సద్గురువు :- నీవు నిజంగా గ్రహించలేదనే దానికి అర్థం. గ్రహించినందుకు **గుర్తు** దుఃఖం తొలగడమే.